# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 29 | పేజీలు: 5 | వెల: రూ.4/- | బుధవారం 17 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## సానుకూలంగా వాణిజ్య చర్చలు

### భారత్, అమెరికా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం)

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు అమలులోకి వచ్చిన తర్వాత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై మొదటిసారి భారత్–అమెరికా మధ్య మంగళవారం చర్చలు జరిగాయి. వీటిని ఉభయపక్షాలు 'సానుకూలం'గా అభివర్ణించాయి. ద్వైపాక్షిక వాణిజ్య చర్చల కోసం తీసుకోవలసిన తదుపరి చర్యల గురించి అమెరికా వాణిజ్య సహాయ ప్రతినిధి బ్రెండన్ భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌తో సానుకూల చర్చలు జరిపారని అమెరికా ఎంబసీ అధికార ప్రతినిధి తెలిపారు.

# కొత్త డిస్కమ్‌కు గ్రీన్ సిగ్నల్

### త్వరలోనే అన్ని అనుమతులు ఇస్తామన్న సీఎం

### ఆర్థికపరమైన అంశాలపై అధ్యయనం చేయాలని సూచన

### విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం)

రాష్ట్రంలో మూడో విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటుకు సంబంధించి విద్యుత్ అధికారులు రూపొందించిన ప్రణాళికకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే ఆర్థికపరమైన అంశాలపై మరింత అధ్యయనం చేయాలని సూచించారు. ఏయే సంస్థల నుంచి రుణాలు పొందే వీలుంది? ఎంత మేర రుణాలు తీసుకోవచ్చన్న దానిపై నిర్దిష్ట సమాచారం అందించాలని అధికారులకు చెప్పినట్టు తెలిసింది.

సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం రాత్రి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, జెన్‌కో ఎండీ హరీశ్‌రావు, సింగరేణి సీఎండీ బలరాం, డిస్కమ్‌ల సీఎండీలు ముషారఫ్, వరుణ్‌రెడ్డి, రెడ్‌కో చైర్మన్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితాలన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి..: ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాలన్నీ కొత్త డిస్కమ్ పరిధి పర్యవేక్షణలోకి తేవాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో వ్యవసాయం, ఎత్తిపోతల పథకాలు, గ్రామీణ మంచినీటి సరఫరా, జీహెచ్ఎంసీ పరిధిలోని తాగునీటి సరఫరాను కొత్త డిస్కమ్ పరిధిలోకి తెచ్చేందుకు వీలుగా రూపొందించిన ప్రణాళికను సీఎంకు అధికారులు వివరించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రెండు డిస్కమ్‌లు కమర్షియల్ ఆపరేషన్ విధులు నిర్వర్తిస్తాయని, కొత్త డిస్కమ్ ప్రభుత్వ పథకాలను పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఈ డిస్కమ్‌కు కావాల్సిన మానవ వనరులను రెండు డిస్కమ్‌ల పరిధి నుంచి తాత్కాలికంగా ఏర్పాటు

..మిగతా 2లో






## ఉపఎన్నికల్లో కాంగ్రెస్

# ఓటమి ఖాయం

### మళ్లీ దీపావళి వస్తున్నా

### పొంగులేటి చెప్పిన బాంబులు పేలలేదు: కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం)

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు రావడం ఖాయమని, వాటిల్లో ఎన్ని గిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పార్టీకి ఓటమి తథ్యమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో భద్రాచలం నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'అబద్ధపు హామీలతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయలేక.. పదేపదే గత ప్రభుత్వంపై నెపం నెట్టేస్తోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని చెప్పే ధైర్యం కాంగ్రెస్‌కు లేదు.. చేరామని చెప్పే దమ్ము ఆ ఎమ్మెల్యేలకు లేదు. ఆ స్థానాల్లో వచ్చే ఉపఎన్నికల్లో భారాస అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి. రానున్న రోజుల్లో పంచాయతీ ఎన్నికలు మొదలుకొని.. అసెంబ్లీ ఎన్నికల వరకూ అన్నింటిలోనూ భారాసదే విజయం. గత దీపావళికి బాంబులు పేలతాయని మంత్రి పొంగులేటి అన్నారు. మళ్లీ దీపావళి వస్తోంది కానీ ఏమీ లేదు. ఈసారి పాలేరులో ఆయన ఎలా గెలుస్తారో చూద్దాం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 'క్లౌడ్ బరస్ట్'

### కొండచరియలు విరిగిపడి హిమాచల్‌లో ముగ్గురు దుర్మరణం

### వరద నీటిలో కొట్టుకుపోయిన 20కి పైగా బస్సులు, ఇతర వాహనాలు

### ధ్వంసమైన రోడ్లు, ఇళ్లు, దుకాణాలు.. అస్తవ్యస్తమైన జనజీవనం

### సీఎంలతో మాట్లాడిన ప్రధాని మోదీ, అమిత్ షా..

### సహాయక చర్యలు ముమ్మరం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం)

ఉత్తర భారతంలోని హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను క్లౌడ్ బరస్ట్ వణికించింది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కురిసిన కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు ఈ రెండు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ ప్రకృతి బీభత్సానికి హిమాచల్ ప్రదేశ్‌లో ముగ్గురు మృతి చెందగా, రెండు రాష్ట్రాల్లోనూ భారీ ఆస్తి నష్టం సంభవించింది. వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించి, జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ జిల్లాలో ఈ వర్షాల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. జిల్లాలోని నిహ్రీ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఒక ఇంటిపై పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారని, మరో ఇద్దరిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయని జిల్లా ఎస్పీ సాక్షి వర్మ తెలిపారు. ఇక ధర్మపూర్ పట్టణంలోని బస్ స్టాండ్ పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వరద ప్రవాహానికి 20కి పైగా ప్రభుత్వ బస్సులు, ఇతర వాహనాలు కొట్టుకుపోయాయని, సమీపంలోని వర్క్‌షాప్‌లు, పంప్ హౌస్‌లు, దుకాణాలు కూడా ధ్వంసమయ్యాయని ఉప ముఖ్యమంత్రి ముఖేశ్ అగ్నిహోత్రి ఫేస్‌బుక్‌లో పేర్కొన్నారు. అటు రాజధాని సిమ్లాలోనూ పలుచోట్ల కొండచరియలు విరిగిపడటంతో ప్రధాన రహదారులు మూసుకుపోయాయి.



# ట్రంప్‌నకు బిగ్ షాక్!

### భారత్ వాదనకు పాక్ బహిరంగ మద్దతు..!







న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం)

కాశ్మీర్‌లో పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ నాలుగు రోజుల పాటు జోరుగా సాగుతున్న క్రమంలో ఉన్నట్లుండి పాకిస్తాన్ విజ్ఞప్తి మేరకు కేంద్రం కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో భారత్–పాక్ మధ్య యుద్ధం అర్ధాంతరంగా ముగిసిపోయింది. అయితే తాను జోక్యం చేసుకుని ఇరుదేశాల్నీ వాణిజ్య చర్చల పేరు చెప్పి ఒప్పించడం వల్లే కాల్పుల విరమణ జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పటి నుంచీ చెప్పుకుంటూనే ఉన్నారు. కానీ భారత్ మాత్రం ఈ వాదనను అంగీకరించడం లేదు. భారత్–పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ వెనుక మిలిటరీ డైరెక్టర్ జనరల్స్ చర్చలు మాత్రమే ఉన్నాయని కేంద్రం ఎప్పటి నుంచో చెబుతూ వస్తోంది. అయితే ట్రంప్ మాత్రం దీనికి అంగీకరించకుండా తానే భారత్–పాక్ యుద్ధం ఆపానని పదే పదే చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగమంత్రి కూడా అయిన ఇషాక్ దార్ కీలక ప్రకటన చేశారు. అందులో ట్రంప్ కు ఆయన భారీ షాక్ ఇచ్చారు.

## తెలంగాణ సర్కార్‌కు బిగ్ షాక్..

# ఆరోగ్య శ్రీ సేవలు బంద్

### ప్రభుత్వం నుండి రావలసిన రూ.1400 కోట్లకు పైగా

### బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం)

తెలంగాణలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. ప్రభుత్వం నుంచి రూ.1400 కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉండటంతో ప్రైవేటు ఆసుపత్రులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఘం ప్రభుత్వంతో చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో సేవలు నిలిపివేశారు. దీంతో గుండె, కిడ్నీ సమస్యలున్న రోగులకు వైద్యం అందడం లేదు. త్వరగా సమస్య పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.తెలంగాణలోని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వానికి బిగ్ షాక్ ఇవ్వనున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం నుండి రావలసిన రూ.1400 కోట్లకు పైగా బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ అర్ధరాత్రి నుంచి ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయనున్నట్లు ఆరోగ్య శ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. కాగా ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకానున్నాయి. ఆసుపత్రులు తమ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ బకాయిలు చెల్లించకపోతే ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడం ఖాయమని ఆసుపత్రుల సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. కాగా ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల సంఘం



ప్రభుత్వంతో చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో గుండె, కిడ్నీ సమస్యలున్న రోగులకు వైద్యం అందే అవకాశం లేకుండా పోయింది. తెలంగాణలో ఆరోగ్యశ్రీ సేవలు నేటి అర్ధరాత్రి నుంచి నిలిపివేయనున్నట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (టీఏఎన్హెచ్ఏ) ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఆరోగ్యశ్రీ కింద అనుసంధానమైన 323 ప్రైవేటు ఆసుపత్రులకు ప్రభుత్వం నుంచి రూ. 1400 కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉందని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేష్ తెలిపారు. ఈ సమస్యపై ఆరోగ్యశాఖ మంత్రి, ఆరోగ్యశ్రీ సీఈవోలను

..మిగతా 2లో




## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా

# ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం)

తెలంగాణలో పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా ఎన్‌వీఎస్‌రెడ్డి నియమితులయ్యారు. అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ సలహాదారుగా రెండేళ్లపాటు ఆయన కొనసాగనున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్, ఉమెన్ అండ్ చైల్డ్‌వెల్ఫేర్ డైరెక్టర్‌గా శ్రుతి ఓజా, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీగా కృష్ణ ఆదిత్య, హెచ్ఎండీఏ సెక్రటరీగా కోటా శ్రీవాత్స, హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి నియమితులయ్యారు.



ఏ డి ఈ అంబేద్కర్




మీడియాతో మాట్లాడుతున్న ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్

# ఏసీబీ వలన మరో తిమింగలం

## ఇబ్రహీం బాగ్ ఏడిఈ గా పనిచేస్తున్న అంబేద్కర్ ఇంట్లో సహా 15 చోట్ల సోదాలు

## ఏసీబీ సోదాల్లో విద్యుత్ శాఖ ఏడీఈ బినామీ ఇంట్లో 2 కోట్ల 15 లక్షల నగదు స్వాధీనం

శేరిలింగంపల్లి: సెప్టెంబర్ 16, (నమస్తే ఉదయం)ఆదాయానికి మించి ఆస్తులు కూడ పెట్టారని సమాచారం అవినీతి నిరోధక శాఖ అధికారులు విద్యుత్ సైబర్ సిటీ సర్కిల్ పరిధిలోని ఇబ్రహీం బాగ్ సబ్ డివిజన్ ఏడిఈ గా పనిచేస్తున్న అంబేద్కర్ ఇంటితో పాటు 15 చోట్ల ఏక కాలంలో సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్న సమయంలో అంబేద్కర్ బినామీగా అనుమానిస్తున్న ఒక వ్యక్తి ఇంట్లో రెండు కోట్ల 15 లక్షలు రూపాయలు నగదు దొరకడంతో అధికారులు ఆశ్చర్యపోయారు. సోదాలకు సంబందించిన ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాలు ఇలావున్నాయి. విద్యుత్ శాఖ ఏడిఈ అంబేద్కర్ పై అవినీతి ఆరోపణలు వచ్చాయని పూర్తిస్థాయిలో విచారణ జరిపిన తరువాత ఉన్నతస్థాయి అధికారులు అనుమతి తీసుకొని సోదాలు జరుపుతున్నట్లు వివరించారు. అవినీతి ఆరోపల కింద కేసు నమోదు చేయడం జరిగిందని అంబేద్కర్ నివాసంతో పాటు సన్నిహితులు ఆయనకు సహకరిస్తున్న వారి నివాసాల్లో సోదలు జరుపుతున్నామని చెప్పారు. ఏడీఈ సహకరించిన వారినీ గుర్తించడం జరిగిందన్నారు. వ్యవసాయ భూములు అపార్ట్మెంట్లు స్థలాలతో పాటు గచ్చిబౌలిలో జిం 5 బిల్డింగ్ గుర్తించామని తెలిపారు. 10 ఎకరాల్లో ఉన్న ఆమ్ దార్ కెమికల్ కంపెనినీ గుర్తించామని ఇప్పటి వరకు కోటి రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం పనులు జరుగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విలువ ప్రకారం 2 కోట్ల 11 లకల విలువ చేసే భూమిపత్రాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ బినమీ సతీష్ నివాసం పటాన్చెరువులో 2కోట్ల 15 లక్షలు నగదు లభించిందని తెలిపారు. ఆమ్ దార్ కెమికల్ కంపెని నిర్మాణం కోసం కోటి రూపాయలు ఖర్చు చేశారని చెప్పిన డీఎస్పీ 77 లక్షలు బ్యాంకు నగదు బ్యాంకు బాలన్స్ ఉందన్నారు. ఏడీఈ కారులో ఐదున్నర లక్షలు నగదు సీజ్ చేశామన్నారు. అంబేద్కర్ అదుపులోకి తీసుకున్నామని సహకరించిన వారి పై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 15 బృందాలు సోదాలు చేస్తున్నాయని చెప్పిన ఆనంద్ కుమార్ ఇతర రాష్ట్రలలో బినామీల ద్వారా ఏమైన పెట్టుబడులు ఉన్నాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వవరించారం.

# కొత్త డిస్కమ్‌కు గ్రీన్ సిగ్నల్

**మొదటి పేజీ తరువాయి...**

చేయవచ్చని, కొంతమందిని తాత్కాలికంగా నియమించుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

దీంతో డిస్కమ్ ఏర్పాటుకు కావాల్సిన నిధుల సమీకరణపై ప్రభుత్వం చర్చించాల్సి ఉందని, కేబినెట్ ఆమోదం తర్వాత దీనిపై స్పష్టత ఇస్తామని సీఎం అన్నట్టు తెలిసింది. వీలైనంత త్వరగా కొత్త డిస్కమ్ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు ఇస్తామని అన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

### రాజధానిలో అండర్ గ్రౌండ్ కేబుల్

రాష్ట్ర రాజధానితో పాటు, పరిసర జిల్లాల్లో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న వైనాన్ని అధికారులు సీఎంకు వివరించారు. భవిష్యత్తులో స్మార్ట్ టెక్నాలజీతో నడిచే ట్రాన్స్‌ఫార్మర్లు, కేబులింగ్ వ్యవస్థ అవసరాన్ని తెలియజేశారు. ఇతర దేశాల్లో అండర్ గ్రౌండ్ కేబుల్ విధానం అమలులో ఉ ఒదంటూ.. దీన్ని రాజధానిలోనూ తీసుకొచ్చేందుకు రూపొందించిన సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు.

ఎక్కువ స్థలం ఆక్రమించకుండా సబ్ స్టేషన్ల ఏర్పాటు విధానాన్ని ఇందులో ప్రస్తావించారు. ఆన్‌లైన్ విధానంలో సబ్ స్టేషన్లు, ఆధునిక టెక్నాలజీ ద్వారా వాటి పనితీరును గుర్తించే వ్యవస్థ గురించి వివరించారు. సబ్ స్టేషన్ సామర్థ్యానికి మించి విద్యుత్ కనెక్షన్లు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయాలను అదుపు చేయాలని సీఎం ఆదేశించారు.

### అవినీతిపై ఓ కన్నేయండి

విద్యుత్ శాఖ అవినీతిమయమైందన్న ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నట్టు తెలిసింది. తాజాగా ఓ అధికారి ఏసీబీకి చిక్కడంపై ఆయన ఆరా తీశారు. విద్యుత్ సంస్థల్లో కీలకమైన అధికారులపైనా ఆరోపణలున్నాయని, ఆదాయానికి మించి ఆస్తులున్నట్టు ఏసీబీ అధికారులు తమ దృష్టికి తెచ్చినట్టు ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శితో సీఎం అన్నట్టు తెలిసింది. ఏసీబీతో సమన్వయం చేసుకుని, అక్రమ ఆస్తులున్న వారి జాబితాను రూపొందించాలని ఆయన సూచించినట్లు సమాచారం. జెన్‌కోలో ఓ డైరెక్టర్ స్థాయి అధికారి అవినీతి వ్యవహారంపై సీఎం ప్రత్యేకంగా ఆరా తీసినట్టు తెలిసింది.

# తెలంగాణ సర్కార్‌కు బిగ్ షాక్.. ఆరోగ్య శ్రీ సేవలు బంద్

**మొదటి పేజీ తరువాయి...**

కలిసినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. అయితే వైద్యరంగ వర్గాల సమాచారం ప్రకారం.. ఇటీవల ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో రూ.140 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. దీని ప్రకారం సోమవారం రూ. 100 కోట్లు విడుదల చేశామని.. మిగిలిన రూ. 40 కోట్లు త్వరలో విడుదల చేస్తామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలు రూ.1400 కోట్లు ఉండగా రూ.140 కోట్లు చెల్లిస్తే లాభం ఏంటని ఆసుపత్రి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) , జర్నలిస్టుల ఆరోగ్య పథకం (జేహెచ్ఎస్) కింద అందిస్తున్న సేవలకుగాను చెల్లింపులు జరపకపోవడంతో దవాఖానల నిర్వహణ భారంగా మారిందని నెట్వర్క్ దవాఖానలు ఇప్పటికే ప్రభుత్వానికి పలుమార్లు మొరపెట్టుకున్నాయి.గత జనవరిలో రూ.1,100 కోట్ల బకాయిలు చెల్లించాలని నెట్వర్క్ దవాఖానలు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయగా.. రెండు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని ఆరోగ్యశాఖ మంత్రి, హెల్త్ సెక్రటరీ, ఆరోగ్యశ్రీ సీఈవో హామీ ఇచ్చారు. దీంతో సేవలను తిరిగి ప్రారంభించారు. వారు ఇచ్చిన హామీ ప్రకారం గ్రీన్చానల్ ద్వారా ప్రతి నెలా ఆరోగ్యశ్రీకి రూ.200 కోట్ల నిధులు కేటాయించాల్సి ఉంది.



రాయదుర్గంలో ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు.

# ఏటా 11 లక్షల మంది పాస్ పోర్టు సౌకర్యం

### పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

శేరిలింగంపల్లి: సెప్టెంబర్ 16, (నమస్తే వార్త ) దేశవ్యాప్తంగా ఏడాదికి కోటి మంది పాస్ పోర్టు తౌసుకుంటే తెలంగాణ నుంచి 11 లక్షల మంది పాస్ పోర్టు పొందుతున్నారని ఐటీ భారీ పరిశ్రమ శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. రాయదుర్గంలోని నూతనంగా ఏర్పాటు చేసిన పాస్ పోర్టు ప్రాంతీయ కార్యాలయాన్ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో మూడు ప్రాంతీయ కార్యాలయం ఉన్నాయని ప్రజా అవసరాన్ని దృష్టిలో పెట్టుకోని మరో కార్యాలయం ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో పాస్ పోర్టు పొందాలంటే నేలలు తరబడి ఎదురు చూడాల్సి వచ్చేదని ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న మూడు నాలుగు రోజుల్లోనే లబ్ధిదారులు పాస్ పోర్టు పొందుతున్నరన్నారు. పాస్ పోర్టు అనేది అంతరాయం గుర్తింపు కార్డని చదువు కోనే యువకు అందరు పాస్ పోర్టు తీసుకోవాలని సూచించారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం వలన పాస్ పోర్టు వెరిఫికేషన్ సులభం తరం అయిందని వివరించారు. 31,000 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపాయాలతో కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు. గతంలో షేక్ పేటలో ఉన్న ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయాన్ని రాయదుర్గం ఏర్పాటు చేయడం జరిగింది. షేక్ పేటలో పార్కింగ్ సమస్యతోపాటు ప్రజలకు ఇబ్బందికరంగా ఉండడంతో ఇక్కడికి మార్చారు. పాస్ పోర్టు కార్యాలయానికి సాంకేతిక సహకారం ఇఫోసిస్ సంస్థ అందించనునచనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్టణం మహేందర్ రెడ్డి, పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి, రీజినల్ పాస్ పోర్టు ఆఫీసర్ స్నేహజ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.




# ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 16(నమస్తే ఉదయం)ఓజోన్ పొర సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమి పడకుండా కాపాడుతుందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రియదర్శిని మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.మీనాక్షీ అన్నారు. మంగళవారం గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ డే ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓజోన్ పొర రక్షణపై పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించగా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడం కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు పెంచడంతో పాటు ప్రకృతికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నివారించాలన్నారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణాన్ని కాపా డుదామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.మీనాక్షి మాట్లాడుతూ...

"ఓజోన్ పొర భూమిని హానికరమైన అల్ట్రావయలెట్ కిరణాల నుండి రక్షించే ముఖ్యమైన వస్తువు అని దానిని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. దేవుజ , ఎం. సమత , విద్యార్థులు పాల్గొన్నారు.




# రైతులు ఇబ్బందుల గురికాకుండ యూరియా సరఫరా:

### గద్వాల జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్

గద్వాల జిల్లా ప్రతినిధి(అయిజ) సెప్టెంబర్ 16(నమస్తే ఉదయం) జిల్లా వ్యాప్తంగా నెలకొన్న యూరియా కొరత దృష్ట్యా జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ మంగళవారం అయిజలోని వ్యవసాయ సహకార సంఘం(సింగిల్ విండో) గోదామును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్, బోర్ల కింద విస్తారంగా వరి పంట సాగయిందన్నారు. దీనికి రైతులు ఎక్కువ శాతం యూరియానే వినియోగించడం వల్ల యూరియా తాత్కాలిక కొరత ఏర్పడిందని ఆయన అన్నారు. అయిజ సింగిల్ విండో సిబ్బంది రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా సరఫరా చేస్తున్నడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నా జిల్లా యంత్రాంగం ఈ ప్రాంత రైతులకు యూరియా సరఫరా చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తుందని ఆయన అన్నారు. అయిజ మండలంలో యూరియా స్టాక్ వచ్చిన ప్రతిసారి టోకెన్ ద్వారా ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా నేరుగా రైతులకు యూరియా ఇస్తున్నామని ఆయన వివరించారు. వచ్చే రబీ సీజన్లో కూడా యూరియా కొరత ఇలానే ఉంటుందనే అపోహతో రబీలో సాగు చేసే మొక్కజొన్న తదితర పంటలకు అవసరం లేకున్నా రైతులు యూరియా కొనుగోలు చేస్తున్నారని,దీనివల్ల కొంత ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన వివరించారు.ఎన్ని ఒత్తుడులు వచ్చినా రైతులకు ఇబ్బంది కలక్కుండా వచ్చిన యూరియా స్టాకును నేరుగా అది కూడా వ్యవసాయ, పోలీస్ అధికారుల సమయంలో రైతులకు అందిస్తున్నామని సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ కింద రైతులే ఎక్కువగా వస్తున్నారని, వారు వేయాల్సిన మూడవ కోట కాంప్లెక్స్ , యూరియా ఎరువులు వేసే దశ పూర్తవుతున్నదని, త్వరలో ఒత్తిడి తగ్గి యూరియా ఫ్రీగా లభ్యమయ్యే పరిస్థితి వస్తుందని మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ అన్నారు.



కిస్మత్ పూర్ లో లభించిన గుర్తు తెలియని యువతి మృతదేహం



వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో

# గుర్తు తెలియని యువతిపై అత్యాచారం, హత్య


బుద్వేల్, సెప్టెంబరు 16(నమస్తే ఉదయం): గుర్తు తెలియని 28 సంవత్సరాల యువతిని అత్యాచారం చేసిన అనంతరం హత్య చేసి రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్, కిష్టమ్మగుట్ట నుంచి కిస్మత్పూర్ వెళ్లే దారిలో ఉన్న ఈసా నది బ్రిడ్జి క్రింద పడవేశారు. ఈ సంఘటన మంగళవారం వెలుగు చూసింది. ఆ యువతి ని మూడు రోజుల క్రితం అత్యాచారం చేసి హత్య చేసి ఉం టారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాలు ఈ విదంగా ఉ న్నాయి.... మంగళవారం మద్యాహ్నం 12 గంటలకు కిస్మత్పూర్ బ్రిడ్జి క్రింద ఓ యువతి మృతదేహం పడి ఉందని సమాచారం వచ్చిందని రాజేంద్రనగర్ ఇన్స్పెకర్ క్యాస్ట్రో తెలిపారు. సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా, 25 నుంచి 28 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువతి ఒంటిపై బట్టలు లేకుండ పడి ఉందన్నారు. ఎక్కడనో హత్య చేసి ఇక్కడ పడవేసి ఉ ఒటారని తెలుస్తుందన్నారు. మూడు రోజుల క్రితం ఆమెను హత్య చేసి ఉంచారని, మృతదేహం కుళ్లిన స్థితిలో ఉందన్నారు. క్లూస్ టీమ్ ను రప్పించి అక్కడ పరిస్థితులను బట్టి అనవాప్త సేకరించారు. నాగ్ స్క్వాడ్ ను రప్పించి పరిశీలించారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ తో పాటు చుట్టుపక్కల పోలీస్ స్టేషన్ లలో ఏమైన మిస్సింగ్ కేసులు ఉన్నాయా.. అనే కోణంలో కూడా దర్యాప్తు చేసు బిన్నామన్నారు.

### సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

కిస్మత్ పూర్ బ్రిడ్జి క్రింద జరిగిన యువతి హత్య కేసులో నిందితులను పట్టుకోవడానికి రాజేంద్రనగర్ పోలీసులు, ఎస్ఓటీ పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. రాజేం ద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్ ల అధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.



బైబిల్ సందేశాలను వివరిస్తున్న రెవరెండ్ పీ ఎస్ డేవిడ్



రెవరెండ్ పీ ఎస్ డేవిడ్ ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

# దేవుని దయను పొందుకునే వారిగా దైవ సేవకులు ఉండాలి: పి.ఎస్ డేవిడ్

బుద్వేల్, సెప్టెంబరు 16 (నమస్తే ఉదయం) : యేసయ్య మార్గంలో నడుచుకుంటున్న దైవ సేవకులు దేవుని దయను పొందుకునే వారిగా ఉండాలని రాక్ చర్చ్ మినిస్ట్రీస్ తెలంగాణ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి.ఎస్ డేవిడ్ అన్నారు. రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ మధుబన్ కాలనీ లో గల జీసస్ క్రైస్ట్ ప్రేయర్ మినిస్ట్రీస్ నిర్వాహకులు రెవరెండ్ క్రిష్ణ పాల్ నేతృత్వంలో జరిగిన పాస్టర్స్ ఫెలోషిప్ మీటింగ్ లో ఆయన పాల్గొని బైబిల్ సందేశాలను అందజేశారు. బైబిల్ గ్రంథంలో సమూయేలు దేవుని యొద్ద ఆడిగి పొందుకున్నాడని గుర్తు చేశారు. ఆయన దేవుని దయలో ఎదిగినవాడుగా ఉన్నాడన్నారు. క్రైస్తవ సేవకులు కూడా దేవుని దయను పొందుకునే వారిగా ఆయనకు పరిచర్య చేయాలన్నారు. దేవుని స్వరం వింటు జీవించాలన్నారు. అప్పుడు వారు మంచి ప్రవక్తగా పేరు తెచ్చుకుంటారని గుర్తు చేశారు. న్యాయాన్ని ఆచరిస్తు దేవుని రాజ్య సువార్తను వ్యాప్తి చేయడానికి కష్టపడి పనిచేయాలన్నారు. పాస్టర్స్ ఫెలోషిప్ మీటింగ్ కు రెవరెండ్ ఎన్ రాజారాం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె.సుందర్ పాల్, ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఇ. మనోహరం, ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కోశాధికారి రెవరెండ్ జేపీ పాల్, కమిటీ సభ్యులు రెవరెండ్ పాల్ దేవరాజ్, రెవరెం డ్ డి. ఆనంద్ పాల్, రెవరెండ్ సామ్యూల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్టీఏ విస్తృత తనిఖీలు

### 44 వాహనాలపై కేసులు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ అధికారులు (ఆర్టీఏ) విస్తృత తనిఖీలు నిర్వహించి అనుమతులు, సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మొత్తం 8 స్కూల్ బస్సులు, 36 ప్రైవేట్ వాహనాలపై కేసులు నమోదు చేశారు.

### రెండు బృందాలుగా తనిఖీలు

జిల్లాలోని అలంపూర్, మల్దకల్ మండలాల్లో ప్రత్యేక బృందాలుగా అధికారులు తనిఖీలు చేపట్టారు. మొదటి బృందానికి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రాములు నేతృత్వం వహించగా, రెండవ బృందానికి అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సాయి శృతి ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో మరో ఆరుగురు అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొని వాహనాల పత్రాలు,




అనుమతులు పరిశీలించారు.

### వాహనదారులకు హెచ్చరిక

తనిఖీల అనంతరం అధికారులు మాట్లాడుతూ %-% ప్రయాణాల సమయంలో వాహనదారులు సరైన పత్రాలు, అనుమతులు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన అన్ని డాక్యుమెంట్లు తమతో కలిగి ఉండాలని సూచించారు. ఇవి లేని పక్షంలో వాహనదారులపై జరిమానాలు, కేసులు తప్పవని హెచ్చరించారు.

### భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు

ప్రత్యేకించి విద్యార్థులను తరలించే స్కూల్ బస్సుల విషయంలో నిర్లక్ష్యం అంగీకారముకాదని అధికారులు స్పష్టం చేశారు. పిల్లల ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా నిర్లక్ష్యంగా నడుపుతున్న బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో మరింత కఠినంగా తనిఖీలు జరుపుతామని హెచ్చరించారు.ఆర్టీఏ అధికారుల ఈ చర్యలతో వాహనదారులు జాగ్రత్తలు పాటించి, అన్ని రకాల పత్రాలను సమకూర్చుకోవాల్సిన అవసరం మరింతగా స్పష్టమైంది.

# ఘనంగా సేవాలాల్ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం)మంగళవారం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షులు మూడవత్ రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నెనావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేనా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిలుగా సేవాలాల్ సేన అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ , రాష్ట్ర ఇంచార్జి మూడవత్ కృష్ణ నాయక్ హాజరై దశాబ్ది ఉత్సవ ఆవిర్భావ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజిక న్యాయం- రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా దశాబ్ద కాలంగా లంబాడి, బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన...ఆనాడు సంత్ శ్రీ తపస్వి రామరావు మహారాజ్ చేతుల మీదగా ఆవిర్భావించి యుద్ధానికి సిద్ధం కండి అని చేతిలో ఆయుధం ఇచ్చి ఆశీర్వదించినటువంటి మహనీయుడి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై, అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నేటికీ పది సంవత్సరాలు కావస్తుందొన్నారు. ఈ దశాబ్ద కాలంలో లంబాడి గిరిజన హక్కుల సాధనకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకుని ప్రతి బంజారా బిడ్డల స్థితిగతుల గురించి సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఎప్పటికప్పుడు వారిని సమీకరించి ఓటు చైతన్యం, రాజకీయ చైతన్యం పరచడంలో అలసట లేకుండా ముందడుగు వేసి ఎన్నో ఫలితాలను సాధించి జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. స్వతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ...అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి, బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదని అన్నారు. ఈ దశాబ్ద కాలంలో చేసినటువంటి పోరాటా ఫలితం రేపటి రూపానికి మరో మార్గదర్శకంగా ఉండాలనే ఆలోచనతోటి ఈ రాష్ట్రంలో ఉన్నబడినటువంటి లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పూరించాలనే సంకల్పంతోముందుకు కదులుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నుంచావత్ నర్సింహులు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేఖనాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతలవత్ రవి నాయక్, ధాన్య నాయక్ , రాష్ట్ర కార్యదర్శి నెనావత్ నరేంద్రనాయక్ మూడవత్ రూపుల నాయక్, గద్వాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ నరసింహ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ అధికార ప్రతినిధి వీరేష్ నాయక్, మీడియా ఇన్చార్జ్ హనుమనాయక్, కోశాధికారి సురేష్ నాయక్, జిల్లా సాధు సంత్ అమ్రేష్ నాయక్ పూజారి, మోతిలాల్ పూజారి, సోమ్లా నాయక్, భాస్కర్ నాయక్,రాములు నాయక్, భీముడు నాయక్, శంకర్ నాయక్ , శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నాపత్రాల రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా విద్యా శాఖాధికారి , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**



జనగామ, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం):జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం (డిసిఈబి) ఆధ్వర్యంలో ఎస్.ఎ%-%1 ప్రశ్నాపత్రాల తయారీతో పాటు ధృవీకరణ, నిర్ధారణ విషయమై మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖాధికారి %ఇ% అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ మాట్లాడుతూ...ప్రశ్నాపత్రాల రూపకల్పనలో ఖచ్చితత్వం పాటించాలని, పాఠ్యాంశాల సంపూర్ణత, విద్యార్థుల స్థాయికి తగిన కఠినత ఉండాలని సూచించారు.రహస్యత అత్యంత ముఖ్యమన్నారు. ప్రశ్నాపత్రాల ముసాయిదా, ముద్రణ , పంపిణీ వంటి ప్రక్రియలో పూర్తిగా గోప్యత అత్యంత అవసరం అన్నారు. ప్రాథమిక స్థాయిలో (1వ తరగతి నుండి 5వ తరగతి వరకు) ఉన్నత స్థాయిలో (6వ తరగతి నుండి 10వ తరగతి వరకు) పరీక్షల సజావుగా నిర్వహణ కోసం నిర్ణయించిన సమయపట్టికను పాటించాలన్నారు.ఈ సమావేశంలో డిసిఈబి కార్యదర్శి జి. చంద్రబాను, సహాయ కార్యదర్శి , మెరుగు రామరాజు, 32 మంది విషయ నిపుణులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 16(నమస్తే ఉదయం)కేటిదొడ్డి మండలంలోని చింతలకుంట గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్సై బి శ్రీనివాసులు తెలిపారు. గ్రామానికి చెందిన ఆంజనేయులు మంగళవారం ఉదయం ఇంటికి తాళం వేసి, తన వ్యవసాయ పొలానికి వెళ్ళాడు. వ్యవసాయ పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి తిరిగి రాగా, ఇంటి తాళంతోపాటు బీరువా తాళాలు పగలగొట్టి ఉండటం చూసి, చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, వారు ఘటనస్థలానికి చేరుకొని, వివరాలు సేకరించారు. గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి కొంత నగదు, రెండున్నర తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్ల ను డీసీపీ తో కలిసి పరిశీలిస్తున్న జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**అధికారులు సమన్వయము గా పని చేయాలి: జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్**

జనగామ, సెప్టెంబర్ 16(నమస్తే ఉదయం): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సెప్టెంబర్ 17 సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చేయాలిసిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి సంబంధిత అధికారులతో ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ... కలెక్టరెట్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా... ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య రానున్నారని తెలిపారు. కార్యక్రమ వివరాల గురించి అతిధి కి, అలాగే ప్రోటోకాల్ ప్రకారం గా అందరికి ఇన్విటేషన్ ను అందించాలన్నారు. జెండా ఆవిష్కరణ, గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లను డీసీపీ రాజమహేంద్ర నాయక్, వి ఐ పి, మీడియా, అధికారులకు ఇబ్బంది కలగకుండా సీటింగ్ గ్యాలరీ ని ఆర్డీఓ గోపిరామ్ ని, శానిటేషన్ నిర్వహణ సరిగ్గా ఉండాలని జనగామ మున్సిపల్ కమిషనర్ ని, స్టేజ్ ని అందం గా అలకరించాలని జిల్లా ఉద్యనవన శాఖ అధికారి ని, విద్యుత్ అంతరాయము లేకుండా చూడాలని.. విద్యుత్ శాఖ ఎస్ఈ ని అలాగే ఫైర్ సేఫ్టీ జాగ్రత్త లు తీసుకోవాలని అగ్నిమాపాక శాఖ అధికారిని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. అనంతరం డీసీపీ, ఆర్డీవో, కలెక్టరెట్ ఏవో, తహసీల్దార్ సంబంధిత అధికారులతో కలెక్టరెట్ లో జరుగుతున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు

## పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల కోసం

**జిల్లా పర్యావరణ పరిరక్షణ బ్రాండ్ అంబాసిడర్ గా గౌసియా బేగం**

**తెలంగాణ రాష్ట్ర హరితదల డైరెక్టర్ డబ్ల్యుసి ప్రసన్నకుమార్ నియమకపత్రాన్ని జారి చేయడాన్ని స్వాగతించిన ఇంచార్జి కలెక్టర్**



జిల్లా పర్యావరణ బ్రాండ్ అంబాసిడర్ గా గౌసియా బేగం, తన నియామక పత్రం తో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

జనగామ, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం): జిల్లా పర్యావరణ పరిరక్షణ కు బ్రాండ్ అంబాసిడర్ గా గౌసియా బేగం జీసీడిఓ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర హరితదల డైరెక్టర్ డబ్ల్యుసి ప్రసన్నకుమార్ నియమకపత్రాన్ని జారిచేయడాన్ని స్వాగతిస్తు ఇంచార్జి కలెక్టర్ గౌసియా బేగం నుఅభినందించారు.ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల కోసం వాతావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఓజోన్ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. కాలుష్యాన్ని తగ్గించడం, వనరులను ఆదా చేయడం, పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత అని దీనిలో ప్రతిబింబింపజేశారు.వెస్ట్ జోన్ డీసీపీ రాజా మహేంద్రనాయక్, ఆర్డిఓ లు, డిఎచ్ఓ లు, పర్యావరణ పరిరక్షణ బ్రాండ్ అంబాసిడర్ గౌసియా బేగం, ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఓజోన్ దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...ఓజోన్ పొర హానికరమైన అల్ట్రావయలెట్ కిరణాల నుండి రక్షణనిచ్చే సహజ కవచం అని గుర్తుచేశారు. ముఖ్యంగా క్లోరో ఫ్లోరో కార్బన్లు (సిఎఫ్సిఎస్) వంటి రసాయనాలు ఫ్రిజ్‌లు, ఎయిర్ కండీషనర్లు, ఏరోసాల్స్ ద్వారా వాతావరణంలోకి వెళ్లి ఓజోన్ పొరను దెబ్బతీస్తాయని వివరించారు. అందువల్ల సిఎఫ్సి ల వినియోగాన్ని తగ్గించడం మరియు వాటి స్థానంలో పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను వాడడం అత్యంత అవసరమని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ వంతుగా పాటించాల్సిన పద్ధతుల గురించి ప్రస్తావించారు.సిఎఫ్సి లు లను విడుదల చేసే పరికరాలపట్ల అవగాహన కలిగి ఉండి, వాటి వినియోగాన్ని తగ్గించడాన్ని బాధ్యత గా స్వీకరించాలని ఇంచార్జి కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ పట్ల తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. జనగామ జిల్లా లోని పాఠశాలలు, ర్యాలీ, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి స్టూడెంట్స్ కి ఓజోన్ పొర ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించారు.

## గుర్రం గడ్డ ప్రభుత్వ పాఠశాలకు ఇద్దరు విద్యా వాలంటీర్ల నియామకం



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం) గద్వాల మండలంలోని గుర్రం గడ్డ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇటీవల పదోన్నతిపై మల్దకల్ మండలానికి వెళ్లడం జరిగింది... ఈ క్రమంలో గుర్రం గడ్డ పాఠశాలలో ఉపాధ్యాయు స్థానము ఖాళీ ఏర్పడింది...ఈ సందర్భంగా గుర్రం గడ్డలోని గ్రామ ప్రజలు విద్యార్థులు సోమవారం ప్రజావాణిలో ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

**తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ సంతోష్ సమస్యకు కొన్ని గంటల్లో పరిష్కారం.**

గుర్రం గడ్డ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు లేరన్న విషయాన్ని తన దృష్టికి వచ్చిన తక్షణమే జిల్లా విద్యాశాఖ ను తదుపరి చర్యలకు పురమాయించడం జరిగింది..... ఒక గంటలోపే మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి ఇద్దరు విద్యా వాలంటీర్ల నియమించేలానియామక ఉత్తర్వులు వెళ్లడం జరిగింది... ఈ క్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయ అధికారి హ%శీ%పయ్య , మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ , సిఆర్పి సమీ ఈరోజు ఉదయం 8:00 గంటలకు గుర్రం గడ్డ గ్రామానికి బయలుదేరి గ్రామస్తులతో మాట్లాడి కలెక్టర్ ఆదేశాలను తెలియజేసి గ్రామస్తుల సమక్షంలో ఇద్దరి విద్యా వాలంటీర్లను నియమించి, వారికిచ్చే గౌరవ వేతన విషయాలను తెలియజేసి భవిష్యత్తులో ఏర్పడే నియామకాలలో ఇక్కడ ఖాళీ భర్తీ చేయబడుతుందని అంతవరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ , జిల్లా సెక్టోరల్ అధికారి హంపయ్య , సి ఆర్ పి సమీ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, విద్యార్థులుపాల్గొన్నారు.



## గద్వాల మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు విజయవంతం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16(నమస్తే ఉదయం) గద్వాల మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండలంలోని శెట్టి ఆత్మకూర్, చెనుగొనిపల్లి, కొత్తపల్లి పాఠశాలలతో పాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మోహిన్ మహల్ల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బురదపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు ప్రారంభించగా, జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మనోహర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర బాధ్యులు వి. నరేష్ సమన్వయం వహించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తపస్ సభ్యులు జి. నాగరాజు, జగన్మోహన్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, నాగేష్, మోహన్ రెడ్డి, శంకర్, క్రాంతి కుమార్, మధు శెట్టి, శ్రీనివాసులు, పరశురాముడు, ఎం వెంకటేష్, ఆంజనేయులు, వి. నాగరాజు, ఎన్. నరేష్, దోత్రే రాజేష్, మల్లికార్జున్ కుమార్, రాఘవేంద్ర, రవి తదితరులు పాల్గొని ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేశారు.సభ్యత్వ నమోదు ద్వారా ఉపాధ్యాయ సంఘంలో సభ్యుల సంఖ్య పెరిగి సంఘ బలం మరింతగా పెంపొందించబడిందని, ఉపాధ్యాయ వర్గంలో సంఘ కార్యకలాపాలపై అవగాహన విస్తృతమైందని అదేవిధంగా ప్రస్తుతం పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కలెక్టర్ ద్వారా గౌరవ ప్రధానమంత్రి కి వినతిపత్రం పంపడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు తెలిపారు.

## రోడ్లు, మురికి కాలువలలో ప్రజలు చెత్త వేయరాదు

**కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి**

**పట్టణ సంపూర్ణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి**



కొత్తకోట, సెప్టెంబర్ 16(నమస్తే ఉదయం) సంపూర్ణ పారిశుధ్యానికి ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం పట్టణంలోని మూడవ వార్డు లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. గత పాలకులు 20 సంవత్సరాల నుండి కొత్తకోట పట్టణాన్ని ఏమాత్రం పట్టించుకునే నాధుడు లేక పట్టణంలోనే పెద్ద మురికి కాల్వ అయిన చెత్త చెదారం నిండిపోయి సంవత్సరాల కొద్ది పేరుకుపోయి దోమలతో డెంగ్యూ జ్వరాలతో మలేరియాలతో ఎంతోమంది ఇబ్బందులు పడ్డ పట్టించుకోని కాల్వను శుభ్రం చేయించారు. స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సూచనతో మురికి కాల్వలో సిల్టును తొలగించడం తో పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,మూడవ వార్డు ఇన్చార్జి ముంత సాయిల్ యాదవ్, పాపయ్య గారి శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ గౌడ్ తదితరులు ఈ పనులను పరిశీలించారు.




## జూరాల డ్యామ్ వద్దనే హై లెవల్ రోడ్ బ్రిడ్జిని నిర్మించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు**

గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16(నమస్తే ఉదయం)జూరాల డ్యాం కింద నూతనంగా రేవులపల్లి నుంచి నందిమల్ల వరకు నిర్మించ తలపెట్టిన హై లెవెల్ రోడ్డు బ్రిడ్జిని తక్షణమే ఆలస్యం చేయకుండా నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు డిమాండ్ చేశారు. జూరాల హై లెవెల్ రోడ్డు బ్రిడ్జిని రేవలపల్లి దగ్గరనే నిర్మించాలని సిపిఐ పార్టీ కూడా పెద్ద ఎత్తున ఒత్తిడి తేవాలని జూరాల డ్యామ్ సుట్టముట్టు ఉన్న గ్రామాల ప్రజలు మంగళవారం గద్వాల సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులును కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తమ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జూరాల రేవులపల్లి దగ్గర హై లెవెల్ రోడ్డు బ్రిడ్జిని నిర్మించేందుకు అధికారులపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రజలు కోరగా కచ్చితంగా ఒత్తిడి తెస్తామని ఆ గ్రామాల ప్రజలకు ఆంజనేయులు తెలియజేశారు. జూరాల ప్రాజెక్టు దగ్గర బ్రిడ్జిని నిర్మించకపోతే ఆ యొక్క ప్రాజెక్టు ప్రాధాన్యతను తగ్గించడమేనని ఇది సరైన నిర్ణయం కాదని కచ్చితంగా ఆ యొక్క ప్రాజెక్టుకు ప్రాధాన్యత పేరగాలంటే గ్రామాలు అభివృద్ధి కావాలంటే హై లెవెల్ రోడ్డు బ్రిడ్జిని కచ్చితంగా నిర్మించాల్సిందేనని పేర్కొన్నారు. భవిష్యత్తులో దీనిపై అధికారులతో ప్రభుత్వంతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రయత్నం కొనసాగిస్తామని తెలిపారు. ఈ హై లెవెల్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి ఇతర హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ముడి పెట్టవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆశన్న రంగన్న, ధరూర్ మండల కార్యదర్శి ఈశ్వర్, రేవులపల్లి,చింతరేవుల, భీంపురం నరన్ దొడ్డి, తదితర గ్రామాల అఖిల పక్ష నాయకులు, వెంకటన్న,ఆంజనేయులు, పోస్టు వెంకటయ్య, కృష్ణయ్య, రాజు, గోపి, రమేష్, సుధాకర్, ప్రజలు పాల్గొన్నారు.




## ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం) ఓజోన్ పొర సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమి పడకుండా కాపాడుతుందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రియదర్శిని మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.మీనాక్షీ అన్నారు. మంగళవారం గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ డే ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓజోన్ పొర రక్షణపై పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించగా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడం కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు పెంచడంతో పాటు ప్రకృతికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నివారించాలన్నారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణాన్ని కాపా డుదామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.మీనాక్షి మాట్లాడుతూ... "ఓజోన్ పొర భూమిని హానికరమైన అల్ట్రావయలెట్ కిరణాల నుండి రక్షించే ముఖ్యమైన వస్తువు అని దానిని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. దేవుజ , ఎం. సమత , విద్యార్థులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎమ్మెల్యేగా పొగాకు అయ్యప్ప చేసిన సేవలు మరువలేనివి





మాజీ ఎమ్మెల్యే పొగాకు అయ్యప్ప విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కొత్తకోట, సెప్టెంబర్ 16(నమస్తే ఉదయం) వనపర్తి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పొగాకు అయ్యప్ప సేవలు మరువలేనివని స్థానిక నాయకులు కొనియాడారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప 14 వర్ధంతి సందర్భంగా విగ్రహం వద్ద వివిధ పార్టీల నేతలు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప కుటుంబ సభ్యులు మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ ,డాక్టర్ పీజె బాబు , వనపర్తి జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పరిరక్షణపై అవగాహన అవసరం

## హెచ్ సీయూ ప్రొఫెసర్ కిషోర్ కుమార్



శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 16, (నమస్తే ఉదయం)అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఎర్త్, ఎట్ మాస్ ఫియర్ సైన్సెస్ అండ్ ఓషియన్ విభాగం ప్రొఫెసర్ జి. కిషోర్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాల నుండి భూమిని కాపాడేది ఓజోన్ పొర. భూమిపై సకల జీవరాసులకు ప్రాణలను కాపాడుతున్నది కూడా ఓజోన్ పొరే. ఓజోన్ పొర అంటార్కిటికా ప్రాంతంలో దెబ్బతినడాన్ని 1975 లో శాస్త్రవేత్తలు గుర్తించినట్లు చెప్పారు. నానాటికి పలుచనవుతూ 1987 నాటికి తీవ్రంగా దెబ్బతిన్నదని అభివృద్ధి పేరుతో మానవాళి చేసే చర్యల వలన ఉత్పత్తి అవుతున్న ప్రమాదకర వాయువులు, రసాయనాలు పకృతి వనరులు దుర్వినియోగం కూడా ఓజోన్ దెబ్బతినడానికి కారణమని వివరించారు. ఓజోనును రక్షించుకునేందుకు ప్రపంచ దేశాలన్నీ సెప్టెంబరు 16 నాడు ప్రపంచ వ్యాప్తంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని దీని ప్రధాన ఉద్దేశ్యం భూమిపై ఉన్న సకల జీవరాసులకు కవచంగా ఉన్న ఓజోను పొరకు ఏర్పడిన నష్టాల గురించి ప్రజలకు వివరించి నష్ట నివారణ చర్యలు చేపట్టడమే అన్నారు. ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న వివిధ రకాల ఉత్పత్తులను వాడకుండా చేసేందుకు, చూసేందుకు, ఆచరించేందుకు ప్రపంచ దేశాల మధ్య మాంట్రియల్ ప్రోటోకాల్ అనే ఒప్పందం సెప్టెంబరు 16న 1987 సంవత్సరములో కుదిరిందని ఐక్యరాజ్యసమితి 1994లో రెజెల్యూషన్ పాస్ చేసి 1995 సెప్టెంబరు 16 నుండి ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ నినాదం ఫ్రమ్ సైన్స్ టు గ్లోబల్ యాక్షన్ ఓజోన్ పొర భూమియొక్క స్ట్రాటో ఆవరణలో ఉంటుంది. సూర్యుని అతినీలలోహిత కిరణాలను గ్రహిస్తుందని ఓజోన్ ప్రధానంగా వాతావరణంలో రెండు పొరలుగా ఉంటుందని తెలిపారు. మొదట భూమికి దగ్గరగా సుమారు రెండు అడుగుల ఎత్తులో ట్రోఫోస్ఫెరిక్ ఓజోన్. ఇది కాలుష్య కారకమైనదని పంటలపై దీని చెడు ప్రభావం చూపడం వలన దిగుబడి తగ్గిపోతుందన్నారు. అలాగే శ్వాసకోశ వ్యాధులకు కారణభూతమౌతుందని రెండోది స్ట్రాటోస్ ఫెరిక్ ఓజోన్. ఇది భూమికి 30 నుండి 50 కిలోమీటర్ల ఎత్తులో ఉండి సుమారు 25 నుండి 40 కిలోమీటర్ల మందంతో పాలపై మీగడలా భూమి ఉపరితలం చుట్టు ఉంటుంది. దీని ఫలితంగా అతినీలలోహిత కిరణాలు భూమిపై నేరుగా పడకుండ ఉంటాయి ఆ పొరే కనుక లేకపోతే సకల జీవరాసులు నాశనమయ్యేవని అంతేకాకుండా మానవులు చర్మవ్యాధులు, కంటి జబ్బులు, మానసిక వైకల్యం క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల బారిన పడటంతో పాటు సంతానోత్పత్తి కూడా తగ్గిపోతుందని కిషోర్ పేర్కొన్నారు. ఓజోన్ పరిరక్షణకు చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తు తరాలకు మనము ద్రోహము చేసిన వారమవుతామని ఓజోన్ పరిరక్షణకు క్లోరో, ఫ్లోరో కార్బన్ల వాడకాన్ని నిషేధించాలని భూతాపాన్ని తగ్గించేందుకు అన్ని చర్యలు చేపట్టి మొక్కలు, చెట్లను పెంచాలి. అడవుల నరికివేతను అపాలని సాధ్యమైనంత మేరకు వ్యక్తిగత వాహనాలను వాడికను తగ్గించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మజ, వీరేశం, విద్యార్థిని, విద్యార్థులతోపాటు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, అమ్మయ్య చౌదరి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



జలమండలి ఎండి అశోక్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## నియోజకవర్గంలో మంచినీరు, డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం) మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలోని మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలపై జలమండలి ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని కలిసి త్రాగునీరు, డ్రైనేజీ సంబంధిత సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై త్వరితగతిన ఆమోదం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పలు ప్రధాన అంశాలను కి వివరించారు: గౌతమ్ నగర్ డివిజన్‌లో 5 ఎంఎల్‌డి వాటర్ రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలని , మల్కాజ్గిరి , సికింద్రాబాద్ జోన్లలో క్యాన్ నెంబర్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, మచ్చబొల్లారం డివిజన్‌లోని ఏడు కాలనీల ట్రంక్ మెయిన్ సమస్యను పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, కౌకూర్ జనప్రియ ఆర్కేడ్ ప్రాంతంలో త్రాగునీటి బిల్లుల సమస్య పరిష్కారానికి ఒప్పందం ప్రకారం చర్యలు తీసుకోవడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



జిహెచ్ఎంసి కమిషనర్ఆర్. వి. కర్ణన్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## నియోజకవర్గ అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం) మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధిపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్‌ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి వివరించారు. మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. ప్రత్యేకంగా చెరువుల పరిరక్షణ, బ్యూటిఫికేషన్, అభివృద్ధి, తదితర అంశాలపై ప్రతిపాదనలు సమర్పించగా, వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు . అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించండి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం) మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని తెలంగాణ రాష్ట్ర సచివాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నాలుగో అంతస్తులో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గనికి చెందిన దేవాలయలకు నిధులు కేటాయించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



బుద్వేల్ లో ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న విద్యుత్ శాఖ అధికారులు శ్రీరామ్మోహన్, రత్నాకర్ రావు లు

## క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారం

### విద్యుత్ రాజేంద్రనగర్ ఎస్ఈ శ్రీరామ్మోహన్

### బస్తీ బాటలో విద్యుత్ సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

రాజేంద్రనగర్, సెప్టెంబరు 16 (నమస్తే ఉదయం) : క్షేత్ర స్థాయి లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శ్రీరామ్మోహన్ తెలిపారు. మంగళవారం టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ లో బస్తీ బాట నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సెక్షన్ డివిజనల్ ఇంజనీర్ పి.రత్నాకర్ రావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జి.సత్యనారాయణ, సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.దుర్గా ప్రసాద్ లు పాల్గొన్నారు. బుద్వేల్, సాయి క్రిష్ట కాలనీలలో వారు పర్యటించి ప్రజలనుంచి సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీరామ్మోహన్, డీఈ పి.రత్నాకర్ రావు లు మాట్లాడుతూ, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే సంస్థ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. విద్యుత్ ఇంజనీర్లు, సిబ్బంది అన్ని వేళలా వినియోగదారులకు అం దుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేం ద్రనగర్ బుద్వేల్ కు చెందిన పెండ్యాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ ఇలం బర్తి కి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 16 (నమస్తే ఉదయం) నియోజకవర్గ సమస్యల ను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్యదర్శి ఇలంబర్తి ని మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్యదర్శి ఇలంబర్తి ని మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలు వివరించారు. అభివృద్ధికి సంబంధించి ముఖ్యమైన అంశాలపై వినతిపత్రం అందజేశారు. రామకృష్ణాపురం ఫ్లైఓవర్ టెండర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలి. ఏవో సి ప్రాంతంలో అదనపు రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టాలి,హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ లో ఉన్న కౌకూర్ సర్వేనెంబర్లు 11,35, 50 ,56 , మిర్జల్ గూడ, మల్కాజిగిరి సర్వే నెంబర్లు 704, 705 (16- 125%ఒ16- 126/1) 754/3, 755/2 (15- 70) 711(16- 84) 762/5 ఒ% 763/7(16- 132/1) లలో సమస్యత్మకమైన సర్వే నెంబర్లను తీసివేయాలని కోరారు.ఎ ఎస్ రావు నగర్ నుండి నేరేడుమెట్ వరకు 100 ఫీట్లు రోడ్డులో డి-నోటిఫికేషన్ ప్రక్రియ చేపట్టాలి మాస్టర్ ప్లాన్ ను రివైజ్డ్ చేయాలి.ఈ వినతిపత్రాన్ని అందుకున్న కార్యదర్శి శ్రీ ఇలంబర్తి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు త్వరలోనే తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, తహసిల్దార్ బి రాములు

## రాజేంద్రనగర్ మండలంలో 276 మందికి రూ.2,76,57,045 ల విలువ చేసే చెక్కుల పంపిణీ

బుద్వేల్, సెప్టెంబరు 16 (నమస్తే ఉదయం) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకుని ఆర్థికంగా లబ్ది పొందాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో 184 మందికి షాదీ ముబారక్, 92 మందికి కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి యువతులకు ఎంతో అసరాగా నిలిచాయన్నారు. రాజేంద్రనగర్ లో ఈ పథకం ద్వారా 276 మందికి రూ. రెండు కోట్ల 76లక్షల యాభై ఏడు రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములు మాట్లాడుతూ, అన్ని ధృవపత్రాలు కరెక్ట్ గా ఉండి దరఖాస్తు చేసుకున్న వారికి కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాలను వర్తిం పచేస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ మండలంలో ఇప్పటి వరకు అత్యధిక మందికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, రగడంపల్లి శ్రావణ్. బొక్క ప్రభాకర్ రెడ్డి , ఎం. ప్రభాకర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




అధికార భాష ను పాటిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేస్తున్న ఐ ఐ ఎం ఆర్ అధికారులు.. మాట్లాడుతున్న డాక్టర్ జి శ్యామ్ ప్రసాద్

## ఐఐఎంఆర్‌లో అధికార బాషా దినోత్సవాలు ప్రారంభం

బుద్వేల్, సెప్టెంబరు 16 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ లోని జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) లో మంగళవారం హింధీ చేతన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని సంస్థ ఇంచార్జీ డైరెక్టర్ డాక్టర్ జి.శ్యాం ప్రసాద్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరు అధికార భాష ను ప్రోత్సహించాలని ప్రతిజ్ఞ చేయించారు. అధికార బాష లో అన్ని సమాచారాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికార భాషా విభాగం (హిందీ సెల్) అధికారి డాక్టర్ జిను జాకబ్, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రీతు దలాల్, ఫైనాన్స్ అండ్ అకౌం ట్స్ ఆఫీసర్ షేక్ రుక్మన్, హిందీ విభాగానికి చెందిన డాక్టర్ మహేశ్ కుమార్ తదితరులు పాల్గొని హిందీ బాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. భారత దేశ కీర్తి ప్రతిష్టలు, గొప్పదనాన్ని చాటి చెప్పారు.



జెండా ఎగురవేసిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు

## ఆర్టీసీలో కార్మికులపై పని భారం తగ్గించాలి

బుద్వేల్, సెప్టెంబరు 16 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ఆవరణలో మం గళవారం టీఎస్ ఆర్టీసీ స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు అనుభందం) 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో అవరణలో యూనియన్ జెండా ను ఎగురవేశారు. అనంతరం స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ డిపో కార్యదర్శి వడ్డె చంద్రయ్య, సంఘు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ క్రిష్ణ మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారం లో స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ముందున్నదన్నారు. గత ప్రభుత్వం యూనియన్లను అనుమతించకున్న కార్మికుల పక్షాన నిలబడి అనేక నిరసన కార్యక్రమాలు, పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీ లో యూనియన్ల కార్యక్రమాలు అనుమతించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మహలక్ష్మి పథకంతో అర్టీసీ కార్మికులకు పనిభారం పెరిగిందన్నారు. కార్మికులపై పనిభారం తగ్గించాలన్నారు. కార్మికులకు రావాల్సినటువంటి 2021 పీఆర్సీని వెంటనే అమలు చేసి. 2017 పీఆర్సీ ఏరియర్స్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. అంజయ్య, లక్ష్మయ్య, సూర్య నాయక్ ఓనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆరాంఘర్ చౌరస్తాలో యాచకుల వివరాలు తెలుసుకుంటున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థ ల సభ్యులు

## ఆరాంఘర్ చౌరస్తాలో యాచకుల సర్వే

బుద్వేల్ సెప్టెంబరు 16 (నమస్తే ఉదయం) : గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తాలోని పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే బ్రిడ్జి క్రింద తలదాచుకుంటున్న వారి వివరాలు గ్రేటర్ రాజేంద్రనగర్ సర్కిల్ యూసీడీ విభాగం అదికారులు గ్రేస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో కలసి సేకరించారు. సోమవారం రాత్రి వేళలలో ఆరాంఘర్ చౌరస్తా లో ఉన్న వారి వివరాలను సేకరించి వారిని నైట్ షెల్టర్ లలో పెట్టడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఆలోచన చేశారు. అయితే ఆరాంఘర్ చౌరస్తాలో ఉన్న చాలా మంది యాచకులు తాము నైట్ షెల్టర్లలోకి రాలేమని అధికారులతో గొడవ కు దిగారు. ఈ సర్వేలో పోలీసులు, గ్రేస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ఎ.సదాలక్ష్మీ, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ స్వాతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు లక్షణ్, విజయేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733